# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 04 | మార్చి | 2023 | పేజీలు : 6


## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి



**నల్లగొండ, మార్చి 3 (మనం ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి అన్నారు.శుక్రవారం నల్గొండ పట్టణం బొట్టు గూడ లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరము ఆయన సందర్శించారు.18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున కంటి సమస్యలు ఉన్న వారందరూ శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించు కోవాలన్నారు. కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను అప్పటికప్పుడే ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలను కూడా 6లో...



## మిషన్ భగీరథతో నిరంతరం నీటి సరఫరా: కలెక్టర్

**సూర్యాపేట మార్చి 03 మనం ప్రతినిధి:** మిషన్ భగీరథతో నిరంతరం నీటి సరఫరాకై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యలయంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమావేశంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... మిషన్ భగీరథపై ఇంట్రగ్రిడ్ ఎఈ, డీఈలకు త్రాగునీరు సరఫరా విషయమై ఏలాంటి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, అలాగే ఇంట్ర విభాగంలో 214, గ్రిడ్ విభాగంలో 178 సమస్యలను గుర్తించామని, ఇప్పటివరకు 60 సమస్యలను అధికారులు పరిష్కరించడం జరిగిందని పేర్కోన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని రాబోయే 15 రోజులలో సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మిషన్ భగీరథ పథకం ద్వారా తుంగతుర్తి పరిధిలో నీటి సరఫరా భాగా జరుగుతుందని, డీఈలను కలెక్టర్ అభినందించారు. అలాగే ఆత్మకూర్ ఎస్, మోతె ఎఈలకు కితాబు ఇచ్చారు. నూతన కలెక్టరేట్ పనులను మే 31లోగా పూర్తి చేయాలని ఆర్ఎన్‌బి అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ– ఆఫీస్ ఫైల్ ప్రాసెసింగ్ పై అధికారులతో సమావేశం 6లో...




**సూర్యాపేట, మార్చి 03 మనం ప్రతినిధి:**
జిల్లా కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకు వర్గ విభేదాలు ముదిరి పాకాన పడుతున్నాయి...... స్వాక్షాత్తు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ థాక్రే ముందే ఒకరిపై ఒకరు పిర్యాధులు చేసుకున్నారు..... దీంతో కాంగ్రెస్ జిల్లా పార్టీ గ్రూపు రాజకీయాలతో..... మరింతగా పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారు.... ఇంత జరుగుతున్న..... ఇరు వర్గాల వాదనలు విన్నామా, వెళ్లామా అనే విధంగా రాష్ట్ర నాయకత్వం వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీ అగ్రనేతలనే కలవరానికి గురి చేస్తున్నాయి..... ఒక పక్క అధికార బిఆర్ఎస్ పార్టీ.... ఏ ఒక్క అవకాశాన్ని వదులుకొకుండా..... వాటిని అందిపుచ్చుకుని జిల్లా కేంద్రం నుండి మొదలుకొని పట్టణ, గ్రామ, మండల స్థాయిలలో...... అసమ్మతి హస్తం నేతలకు నాయనో..... భయానో.... లొంగదీసుకుని పార్టీలోకి చేర్చుకుంటున్నతీరును ఇటివల కాలంలో చూస్తున్నాము.... ఇంత జరుగుతున్న పార్టీని ఏకతాటిపై తీసుకు వచ్చి కార్యకర్తలు అభిమానుల క్యాడర్‌ను నిరుత్సహపడకుండా చూడాల్సిన నాయకులే ఒకరిపై.... ఒకరు... పిర్యాధులు చేసుకునే వరకు వెళ్లిందంటే హస్తం పార్టీ పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థం అవుతుంది..... రాష్ట్ర 6లో...

- బజారన పడుతున్న నేతల వివాదాలు
- ఎన్నికల వేళ ఇదేం గోల అంటూ క్యాడర్ అసంతృప్తి
- రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ ఎదుటే గ్రూపు రాజకీయాలు బహిర్గతం
- జిల్లాలో హస్తం కనుమరుగవుతున్నా పట్టించుకోవడంలేదంటూ విమర్శలు
- ఆటు... పోట్లు.... ఆ పార్టీకి మాములే అంటున్న కార్యకర్తలు

## పెరిగిన గ్యాస్ ధరలపై భగ్గుమన్న నారీ లోకం

- కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో మహిళల భారీ ప్రదర్శన
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి
- పాల్గొన్న జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి



**నల్లగొండ, మార్చి 3 (మనం ప్రతినిధి) :** ప్రధాని మోదీ మోసం బట్టబయలు అయిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. యావత్ భారత దేశంలో ప్రజల నుండి వసూలు చేస్తున్న సొమ్మునంతా ఆయన దగ్గరి మిత్రులకు దోచిపెట్టారని ఆయన ఆరోపించారు.పేదల కడుపు కొట్టి పెద్దలకు పంచుతున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటివరకు 19 లక్షల కోట్ల ప్రజల సొమ్మును ఆదాని,అంబానీ లకు దోచి పెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు.అందులో మెజారిటీ మొత్తం తెలంగాణా ప్రజల సొమ్మే నని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచాడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఉదయం నల్లగొండ జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది మహిళలు ఖాళీ సిలిండర్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్ద గడియారం చౌరస్తా వద్ద జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మంత్రి జగదీష్ రెడ్డి హాజరయ్యారు.జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,పట్టణ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్న ఈ సభలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు వ్యాపార,వాణిజ్య గృహ వినియోగదారులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా తో పాటు, కళ్యాణాలక్ష్మీ/షాది ముబారక్, ఆసరా ఫింఛన్లు ,కేసీఆర్ కిట్,వంటి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలతో ప్రజల నోళ్ళలో నిత్యం నానుతున్నా రన్నారు. అదే సమయంలో ప్రధాని మోడీ పేరు ను కుడా ప్రజలు నిరంతరం స్మరిస్తున్నా రన్నారు. మోదీ ప్రధానిగా ఎన్నికయిన రోజున 350 రూపాయలు ఉన్న గ్యాస్ బండ ఈ రోజు 1200 కు పెరగడమే మోదీ ని ప్రజలు గుర్తుంచుకోవడానికి కారణమైందని ఆయన వ్యంగాస్త్రాలు సంధించారు.ప్రపంచ మార్కెట్ లో క్రూడ్ ఆయిల్ ధరలు అప్పుడూ... ఇప్పుడూ 100 డాలర్లే నన్నారు.అటువంటప్పుడు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడమెందని ఆయన కేంద్రాన్ని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బిజెపి వంచన చేరారని ఆయన దుయ్యబట్టారు. ఇద్దరు ఒక్కటై దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. గుజరాత్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎన్నికలు జరుగుతుంటే ప్రచారానికి రాహుల్ గాంధీ ఎగనామం పెట్టడమే ఇందుకు నిదర్శనమని ఆయన విమర్శించారు. అంతెందుకు మునుగోడు లో ఉప ఎన్నికలు జరుగుతున్నప్పుడు భారత జోడో 6లో...

## ఘనంగా పంజాల రామాంజనేయులు జన్మదిన వేడుకలు

**బీబీనగర్, మార్చి 3 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అభిమానుల ఆధ్వర్యంలో భారీ గజమాలను వేసి, పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**బీబీనగర్, మార్చి 3 (మనం న్యూస్) :** మండలంలోని మీది తండా గ్రామానికి చెందిన దీరవత్ భీమ్లానాయక్ కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.24 వేలు చెక్కును శుక్రవారం బాదితుడికి సర్పంచ్ ధరావత్ జయమ్మ వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రమావత్ రాజు నాయక్, ఉప సర్పంచ్ పాండు నాయక్, వార్డు సభ్యురాలు ధీరవత్ లలిత తదితరులు పాల్గొన్నారు.



## పాపయ్య కుటుంబానికి ఆర్థిక సాయమందించిన కొండా భాస్కర్

**త్రిపురారం, మార్చి 3 (మనం న్యూస్) :** కంపసాగర్ గ్రామానికి చెందిన యడవెల్లి పాపయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిన కొండా భాస్కర్ గారు వారి కుటుంబ సభ్యులు పరామర్శించి సానుభూతి తెలిపి గ్రామ పెద్దల సమక్షంలో 5వేల రూపాయలు ఆర్థికసాయం చేశాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ అవిరేండ్ల మట్టయ్య. మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ లక్ష్మారెడ్డి. రంగారెడ్డి. సంద్రాల లింగయ్య. గుండెబోయిన వెంకటయ్య. వల్లపు గోవర్ధన్. బూర రాజయ్య. యల్లంలా శ్రీను. అవిరెండ్ల రవి. మేదరి సైదులు. బొజ్జ సోమయ్య. అవిరెండ్ల బాబు. జిట్టబోయిన నాగరాజు. సింగం సైదులు. తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కబడ్డీ క్రీడాకారులు వారి ప్రతిభను మెరుగుపరచుకోవాలి

### – సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామ నరసింహారావు

**కోదాడ, మార్చి 3 (మనం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కబడ్డీ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగు పరుచు కునేందు టోర్న మెంటులు ఎంతో దోహదపడుతాయని సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామ నరసింహరావు అన్నారు.శుక్రవారం కోదాడ మండలం లోని తొగర్రాయి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు కబడ్డీ క్రీడలో నైపుణ్యం పెంచుకొని రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలన్నారు.క్రీడాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలన్నా రు.క్రిడలను ప్రోత్సహిస్తున్న గ్రామ పెద్దలకు,దాతలకు టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీ నారాయణ,లిక్కి వెంకటయ్య గుండపనేని ప్రభాకర్,అమరబోయేన శ్రీను,పూసపాటి రామారావు,ఫ్రెండ్స్ యూత్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,రాంబాబు,సాయి,ఉపేంద్ర,గోపి,మహేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు



## తొలి తూట తిన్న డాక్టర్ అంజి యాదవ్‌పై కేసులు కొట్టివేత

**కోదాడ, మార్చి 3 (మనం న్యూస్) :** తెలంగాణ చరిత్ర పుస్తకాల్లో విద్యార్థి ఉద్యమ కారుల పేర్లు పెట్టకపోవడం సిగ్గు చేటు అని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు.తెలంగాణ ఉద్యమం లో అంజి యాదవ్ పై పెట్టిన కేసులు నాంపల్లి కోర్టు కొట్టివేసిందినీ ఉస్మానియయూనివర్సిటీమలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారధి డాక్టర్ మల్లెబోయినఅంజి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో నాపై పెట్టిన కేసులు నాంపల్లి కోర్టు పూర్తిగా కొట్టివేసిందని అన్నారు.మలి దశ తెలంగాణ విద్యార్థి ఉద్యమం లో తొలి తుపాకీ తుటకు ఎదురు నిలిచిన వ్యక్తిగా నాకు చాలా గర్వంగా ఉందని అన్నారు.నా జీవితంలో మరపురాని సంఘటన అని తెలంగాణ చరిత్ర పాఠ్య పుస్తకాల్లో తన పెరులేకపోవడం అత్యంత బాధాకరం అని నిజమైన ఉద్యమకారుల పేర్లను విస్మరించారని నాతో పాటు ఎందరో విద్యార్థి నాయకులు జైలు జీవితం గడిపారని ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఓయు కేంద్రంగా లక్షలాది మంది విద్యార్థులతో విద్యార్థి గర్జన నిర్వహించామని చలో అసెబ్లీ,రైల్ రోకో,సాగరహారం పాదయాత్ర,మానుకోట సంఘటన సైకిల్ యాత్ర,వంటా వార్పు,చలో ఢిల్లీ,సంసద్ యాత్ర వంటి సంఘటనల్లో ఓయూ జేఏసీ అధ్యక్షులు గా కీలక పాత్ర పోసించామని అన్నారు.సామాజిక తెలంగాణ కొరుకున్నమని కానీ ఉద్యమ ద్రోహులు తెలంగాణాను పాలిస్తున్నారని ఎట్టుపాయే విద్యార్థి ఉద్యమ త్యాగాలు కనుమరుగైనట్టేనా ఎన్నో త్యాగాలకు పునాదులైన విద్యార్థి సంఘాల నాయకులు ఎన్నో కేసులు,ధర్నాలు,అరెస్టులు, ముట్టడిలు,జైలు,జీవితం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి విద్యార్థి నాయకులుగా ఎలాంటి స్వార్థం లేకుండ జీవితాలనే పణంగా పెట్టి జైలు జీవితం గడిపినామని తెలిపారు.దాదాపు నాంపల్లి కోర్టు చుట్టూ 8 సంవత్సరాలు తిరుగుతూ ఎన్ని బాధలు ఉన్నా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కమిట్మెంట్ తో ఉద్యమ ప్రయాణం నిజాయితీగా కొనసాగించాం, గతంలో చాలా కేసులో కొట్టి వేయడం జరిగింది.ఈ రోజు కొన్ని కేసులు కొట్టి వేయడం జరిగింది మొత్తం మీద ఈరోజు నాంపల్లి కోర్టు లో విద్యార్థి సంఘాల నాయకుల కేసు కొట్టి వేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. నిజాయితీకి నమ్మకానికి ఆత్మవిశ్వాసానికి కమిట్మెంట్ కి ఎల్లప్పుడు విద్యార్థి ఉద్యమ సంఘాల త్యాగాలు నిలువెత్తు రూపంపై వర్ధిల్లాలని కోరుకుంటున్నామని అంజి యాదవ్ అన్నరు.






## విద్యార్థులకు పోషణ అభియాన్ ఈవెంట్స్ కార్యక్రమం

**త్రిపురారం, మార్చి 3 (మనం న్యూస్) :** త్రిపురారం మండలం పరిధిలో గల డొంక తండా గుంటిపల్లి అన్నారం ఇందిరమ్మ కాలనీమరియు రాజీవ్ కాలనీ లో పోషణ అభియాన్ ఈవెంట్స్ సుపోషణ దివాస్ మరియు అన్న ప్రాసన కార్యక్రమం లు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో డొంక తండా అంగన్వాడీ టీచర్ పద్మ స్కూల్ హెడ్ మాస్టార్ విద్య చందర్ గారు గుంటి పల్లి అంగన్వాడీ టీచర్ నవనీత ఇందిరమ్మ కాలనీ టీచర్ సరిత మరియు రాజీవ్ కాలనీ టీచర్ ఎల్లిశ్వరి పాల్గొన్నారు



## సైన్స్ శాస్త్రీయపరంగా నేర్చుకోవాలి..

### – జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి.

**బీబీనగర్, మార్చి 3 (మనం న్యూస్) :** శాస్త్రీయపరంగా సైన్స్ నేర్చుకోవాలని, పాఠశాల నుంచే ప్రయోగాలు సృష్టించడంలో విద్యార్థులు ఆసక్తిని ప్రదర్శించాలని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి సంతోష పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు చేసిన పలురకాల ప్రయోగాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఈసారపు అచ్చయ్య గౌడ్, ఎంఈవో నాగవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బండ ప్రకాష్ ముదిరాజ్‌ను సన్మానించిన ముదిరాజ్ నాయకులు

**మాడుగులపల్లి, మార్చి 3 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లాకు వచ్చిన ముదిరాజ్ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ను జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో . సన్మానించిన మాడుగులపల్లి మండలం అధ్యక్షుడు తవిటి సైదులు, ముదిరాజ్ మండల నాయకులు తవిటి లక్ష్మణ్ మండల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు

### – నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, మార్చి 3 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో మహిళలతో కలిసి విన్నూత్న రీతిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. మోడీ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు..అసత్య ప్రచారాలతో బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుంది..ఆర్థికంగా ఎదుగుతున్న రాష్ట్రాలపై బిజెపి ప్రభుత్వం వివక్ష చూపుతుంది..బిజెపి రహిత రాష్ట్రాలు అభివృద్ధిలో ముందున్నాయి..మోడీ పాలనలో దేశం అభివృద్ధిలో వెనకకు వెళ్తోంది..పేదోళ్ళ కడుపుకొడుతున్న బిజెపికి పార్టీకి భంగపాటు తప్పదు..గతంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి తాకాయి..అదానీ అంబానీలే మోడీ పాలనలో బాగుపడ్డారు..నిరుపేదల నడ్డి విరిచే సంస్కరణలు బిజెపి తీసుకొస్తోంది.. బిజెపి ప్రభుత్వాన్ని నిలదీస్తాం.. ధరలు దిగొచ్చే వరకు పోరాటం ఆగ దన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

**– ఎగసిన గ్యాస్ నిరసన సెగ – పీఎం మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.**
**– కూసుకుంట్ల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో ధర్నా**



**మునుగోడు, మార్చి 3 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని బీజేపీనీ గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై కట్టెల పొయ్యి పై వంట చేసి గ్యాస్ సిలిండర్ లను పెట్టి నిరసన తెలిపి ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 ఉన్న గ్యాస్ ధరను 1200 వరకు పెంచిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల పేద ప్రజలపై తీవ్ర భారం పడి దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నరని ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలు మహిళలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కరెంటు మీటర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినప్పటికీ ప్రజల పక్షాన నిలబడిన కేసీఆర్ వాటిని తిప్పి కొట్టాడని తెలిపారు.మోడీ నిరంకుశ పాలనను ఎండగడుతూ పేద, మధ్యతరగతి బడుగు, బలహీన వర్గాల బాధలు పట్టించుకోని మోడీ, అంబానీ, ఆదనీలా ఆస్తుల పరిరక్షణ కోసం ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చి, కార్పొరేట్ శక్తులకు భారతదేశాన్ని తాకట్టు పెడుతున్నారని, ఇలాంటి నిరంకుశ బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపించే రోజు వస్తుందని ఇక మోడీ, బిజెపి పాలకుల ఆటలు సాగవన్నారు. ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు దేశ్ కి నేతగా నేడు భారతదేశ రాజకీయాలలో ఒక సారథిగా అన్ని ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపై తీసుకొని వచ్చి మోడీకి దీటుగా సమాధానం చెప్తారని, పెంచిన నిత్యవసర ధరలు, గ్యాస్ ధరలను వెంటనే కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని లేకపోతే ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పగ్గిల్ల సతీష్,కంచే జ్యోతి, జాజుల అంజయ్య గౌడ్,దాడి శ్రీనివాస్ రెడ్డి, భవనం శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు నాగరాజ్ గౌడ్, పాలగొనీ సైదులు,బోల్లగిరి నరసింహ, ఎరుకొండ శ్రీనివాస్, బండారు వెంకన్న, ఈదా శరత్ బాబు, ఏరుకొండ నాగరాజు వివిధ మండలాల, గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అన్ని అనుభంద సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువజన, మహిళ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, వార్డు అధ్యక్షులు, నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మహిళ పట్టణ, వార్డు ప్రతినిధులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితుని అరెస్ట్



**నల్లగొండ, మార్చి 3 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మేరకు , మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మరియు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతర నిఘా లో బాగంగా ఈ రోజు నల్గొండ జిల్లా ఎస్పీ కె. అపూర్వ రావు ఆదేశాల మేరకు నకిరెకల్ పోలీసులు విశ్వసనీయ సమాచారంతో తేదీ 03.03.2023 ఉదయం అందజా 8 గంటల సమయంలో నకిరేకల్ మండలం లోని తాటికల్ గ్రామ సివారులో గల గడ్డివాము వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమాన స్పదంగా ఉన్నారు అని నమ్మదగిన సమాచారం మేరకు, నకిరేకల్ యస్.ఐ కె.రంగారెడ్డి, సిబ్బందితో సంయుక్తంగా వెళ్ళగా పోలీస్ వారిని చూసి ఇద్దరిలో ఒక వ్యక్తి పారిపోగ, ఒక వ్యక్తిని పట్టుబడి చేసి అతనిని విచారించగ తన పేరు కొండ తేజ్ కుమార్ తండ్రి వీరయ్య, వయస్సు 28 సం,,లు, వృత్తి డ్రైవరు, నివాసం రామచంద్రపురం గ్రామం, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని తెలిపి,తను మరియు వేరే వ్యక్తి కలసి సులభంగా డబ్బులు సంపాదించే ఉద్దేశ్యంతో, ఇద్దరు కలిసి రత్నంపేట, నర్సిపట్నం, విశాఖపట్నం జిల్లాకు చెందిన శ్రీనివాస్ వద్ద కె. జి 5,000/- రూ,,ల రేటుతో 4,20,000/- రూ,,లు చెల్లించి 42 ప్యాకెట్ల గంజాయి ( 84 కేజీలు) ని కొనుగోలు చేసి, హైద్రాబాద్ లో అమ్ముటకు తీసుకొని వచ్చి కొనుగోలుదారు అందుబాటులో లేనందున మూడు రోజుల క్రితం తాటికల్ గ్రామ శివారులో గల గడ్డివాములో దాచిపెట్టి ఈ రోజు ఉదయం హైద్రాబాద్ కి తీసుకెళ్లి అక్కడ కావలిసిన వారికి ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు గడ్డివాము దగ్గరకి రాగా పోలీస్ వారు పట్టుబడి చేసి గంజాయిని స్వాదిన పరుచుకున్నారు. సీఆర్ నెంబర్ 60/2023 యూ/ఎస్ 8 (సీ) ఆర్/డబ్ల్యూ 20 (బి) (2) (సి) నార్కోటిక్ డ్రగ్స్ అండ్ ఫిజియాట్రిప్ సబ్స్టాన్స్ యాక్ట్ 1985 లో కేసు నమోదు పరిచి నేరస్థున్ని అరెస్టు చేయనైనది. ఈ కేసు ఛేదించిన నల్గొండ డి.యస్.పి నరసింహ రెడ్డి పర్యవేక్షణలో శాలిగౌరారం సి.ఐ రాగవరావు యస్.ఐ కె. రంగా రెడ్డి పి.సి వెంకటేశ్వర్లు,మధుకర్, మరియు రమేష్ సిబ్బందిని యస్.పి అభినందించారు.

# వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న గురుకుల ఇంటర్ విద్యార్థులు



**నాగార్జునసాగర్, మార్చి 3 (మనం న్యూస్) :** మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల కళాశాల విద్యార్థులు విద్యాశ్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశలో మన స్నేహితులతో కలసి చదువుకున్న రోజులు మనకు మధురానుభూతులుగా మిగులుతాయని అన్నారు. ముఖ్య అతిధిగా విజయపురి టౌన్ ఎస్ఐ రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసి గురుకుల పాఠశాలలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు కలసి ఉండడంతో పరిచయాలు పెరగడంతో వివిధ ప్రాంతాల వారితో మంచి స్నేహపూరితమైన వాతావరణం . ప్రిన్సిపాల్ రజికాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పింస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు విద్యార్థులు ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించి సాంస్కృతిక అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హేమలత, డిప్యూటీ వార్డన్ చంద్రమౌలి, పీడి జ్యోతి,లైబ్రేరియన్ సబిత ఆధ్యాపకులు కృష్ణ, జగన్, శ్యామసుందర్, సునిత్, ధనమ్మ శ్రీధర్, రెడ్డి, యాదగిరి, రవి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

**– డీఈవో నారాయణ రెడ్డి**
**– నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ..**



**బీబీనగర్, మార్చి 3 (మనం న్యూస్) :**పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డీఈవో నారాయణ రెడ్డి హెచ్చరించారు. మండలంలోని బీబీనగర్, కొండమడుగు, వెంకిర్యాల గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శుక్రవారం డీఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బీబీనగర్, వెంకిర్యాల పాఠశాలలో ప్రీ ఫైనల్ పరీక్షల ఫలితాలను పరిశీలించి, అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. సక్రమంగా విధులు నిర్వహించని నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. కొండమడుగు పాఠశాలలో విద్యార్థులను పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాద్యాయులతో సమావేశమై పదవ తరగతి పరీక్షలు దగ్గరగా పడుతున్న సందర్భంగా విద్యార్థుల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ వహించాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని సూచించారు. తనిఖీల్లో మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# సాగర్‌లో మొదలైన ఇండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ



**నాగార్జునసాగర్, మార్చి 3 (మనం న్యూస్) :** నందికొండలోని ఎన్నెస్పీ ఇండ్ల 59 జీవో ప్రకారం క్రమబద్ధీకరణలో భాగంగా, ప్రభుత్వం అర్హులుగా గుర్తించిన ఇండ్ల హక్కుదారుల నుండి మూడు వాయిదాలలో నగదును చెల్లింపులను చేపట్టింది. నగదు చెల్లించిన వారికి ఇండ్ల స్థలను రెవిన్యూ సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ 59 జీవోలో అర్హులుగా గుర్తించి వారికి ఇండ్ల రిజిస్టేషన్ పక్రియను ప్రభుత్వం చేపడుతుందని, ఇందులో భాగంగా నగదు చెల్లింపులు చేసిన వారి ఇండ్ల కొలతలను పరిశీలిస్తున్నామన్నారు. ఈ ఇండ్లకు నిడమనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఇండ్ల పట్టాలకు నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ రోజు హిల్ కాలనీలోని 15 ఇండ్లకు పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రవి, విఆర్ఎ సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి



**చండూరు, మార్చి 3 (మనం న్యూస్) :** చండూరు మున్సిపాలిటీలో చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది ఈ ధర్నా లో ఎంపీపీ పల్లె కళ్యాణి , కౌన్సిలర్ కోడి వెంకన్న, ఎంపీటీసీ కావలి మంగమ్మ ప్రసాద్,బిఆర్ఎస్ మండలం అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, టౌన్ అధ్యక్షులు భూతరాజు దశరధ, సర్పంచ్ లు ముడిగ ఎర్రయ్య, చొప్పరి అనురాధ వెంకన్న, తిపర్తి దేవేందర్, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల గీత, సంగెపు సువర్ణ, మండల వివిధ హోదా లో ఉన్న ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# అవోపా ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయుత



**హుజూర్‌నగర్,మార్చి3,మనంన్యూస్:** ఆర్యవైశ్య నిరుపేద కుటుంబానికి చెందిన మాధవ్ కుటుంబ జీవనం కోసం అవోపా, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ. 55వేల రూపాయలతో కిరాణం షాపు ఏర్పాటుకు సహకారం అందించారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావులు కిరాణషాపును ప్రారంభించారు. సహకారించిన దాతలకు, ఆర్యవైశ్య సంఘం నాయకులకు మాధవ్ కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మ, ఆర్యవైశ్య సంఘం నాయకులు కుక్కడపు రామోహన్‌రావు, వంగవీటి సతీష్‌కుమార్, అడ్డగిరి రవికుమార్, కుక్కడపు కోటేశ్వర్‌రావు, తొడుపునూరి శేఖర్, ఏలూరి రాంబాబు, గెల్లి రంగారావు, ఊరే వెంకయ్య, వంగవీటి హనుమంతరావు, సుజాత తదితరలు పాల్గొన్నారు.

# సామాన్యుల నడ్డి విరిచేలా కేంద్రం చర్యలు....

## – హాలియా పట్టణం లో మహిళల ధర్నా
## – కట్టెల పొయ్యితో నిరసన రోడ్డుపైనే వంటా వార్పు

**హాలియా, మార్చి 3 (మనం న్యూస్) :** ఈ రోజు హాలియా పట్టణం లో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గారి ఆదేశాల మేరకు.... కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలకు ఒకే నెలలో నాలుగు సార్లు పెంచడానికి నిరసిస్తూ మహిళలతో కలిసి ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు భగత్ కుమార్. హాలియా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలతో నిరసన తెలియపరుస్తూ అనంతరం కట్టెల పొయ్యితో నిరసన –రోడ్డుపైనే వంటా వార్పు నిర్వహించి మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తూ ధరలు పెంచుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వంటి ధరలు పెంచుతూ అనునిత్యం ప్రజలలో దోచుకుంటూ కేంద్ర ప్రభుత్వం దేశం కోసం ధర్మం కోసం అంటూ సామాన్య ప్రజల రక్తాన్ని పీల్చుకొని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఏదో రూపంలో ఇబ్బంది కలగజేస్తూ అదేవిధంగా రైతులకు నల్ల చట్టాలను ప్రవేశపెట్టి రైతుల పండించిన వరి ధాన్యంలో కొనుగోలు చేయలేక ఎన్నో ఇబ్బందులు పెట్టి రైతులను ఆర్థికంగా చూసి పూర్వలేక కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చిన్నచూపు చూస్తుందని ధ్వజమెత్తారు. ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో 10 12 సార్లు గ్యాస్ ధర పెంచారని ధ్వజమెత్తారు. గత సంవత్సరం 2022 జూలై లో గ్యాస్ ధరలు పెంచారు మరి ఆరు నెలలకి నేడు 2023 ఫిబ్రవరి నాటికి మరొక్కసారి గ్యాస్ ధరను పెంచడం జరిగింది. బిజెపి పాలకులకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలియదని కులం మతం వంటి అంశాలతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ



పబ్బం గడిపేందుకు ప్రయత్నిస్తాయని తెలిపారు రైతులకు వ్యవసాయం దగ్గర మోటర్లకు మీటర్లు బిజెపి ప్రయత్నం చేస్తుంది కల్లాలకు డబ్బులు తిరిగియాలని చెప్పి రైతులను అభివృద్ధి చెందుతున్న చూసి ఓర్వలేక రైతు అభివృద్ధి రాజ్యాధికారం అవుతాడని రైతులను ఎన్నో ఇబ్బందులను గురి చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారి నాయకత్వంలో రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రపంచంలోని ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, మండల మహిళా అధ్యక్షురాలు, పట్టణ అధ్యక్షురాలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యుత్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

## – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,మార్చి3,మనంన్యూస్ః** కేంద్రప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరిచేలా గ్యాస్ ధరల పెంచిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో, నేరేడుచర్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఖాళీ గ్యాస్ సిలిండర్లకు నల్లజెండాలు కట్టి.... కట్టెల పొయితో వంట చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు రూ.400లు ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు రూ.1200లు అయిందని పేద మధ్యతరగతి ప్రజల మీద అధిక ధరలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు రేడ్ కార్పెట్ వేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లో ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ స్థాపించారని వచ్చే ఎన్నికల్లో ఢిల్లీలో అధికారం స్థాపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని మోడీ పాలన అంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్మన్ గెల్లి అర్చనరవి, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మవీరారెడ్డి, ములకలపల్లి రాంగోపి, చిలకబత్తిని సౌజన్యధనుంజయ, గుండా ఫణికుమారి, వీర్లపాటి గాయత్రి భాస్కర్, అమరబోయిన గంగరాజు, మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారాంరెడ్డి, యువజన కమిటీ అధ్యక్షులు సోమగాని ప్రదీప్, టీఆర్ ఎస్‌కేవి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, కవిత, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

**హుజూర్‌నగర్,మార్చి3,మనంన్యూస్ః** కస్తూరి ఫౌండేషన్ సహకారంతో హుజూర్‌నగర్ మండలం బాలికల పాఠశాల, అమరవరం, లింగగిరి గ్రామాల్లో ఉన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 150మందికి కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్స్, మాదిరి ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ... కస్తూరి ఫౌండేషన్ గత 7సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని, మా ఫౌండేషన్ సహయం పొందిన విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి, వారు



చదివిన పాఠశాలలకు సహకారం అందించినప్పుడె మా ఫౌండేషన్ కృషికి ఫలితం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతీఫ్, ఉపాధ్యాయులు కోటిరెడ్డి, శ్రీనివాస్, అంకతి శ్రీనివాస్, దుర్గాప్రసాద్, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు ఎలకపల్లి మహేష్, నవీన్, విజయ్‌కుమార్, ముడెం సైదిరెడ్డి, వీరబాబు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

## – కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**బీబీనగర్, మార్చి 3 (మనం న్యూస్) :** రాష్ట్ర సంపదను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటూ లూటీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శించారు. గురువారం రాత్రి మండలంలోని గూడూరు గ్రామంలో ఆయన పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అనారోగ్య భారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సతిరెడ్డి, ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, నాయకులు ఈసారపు అచ్చయ్య గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, పాలకూరి శ్రీనివాస్, దశరథ, అశోక్ చారి, ఈసారపు కృష్ణ, రవి, శ్రీనివాస్, దూడల మధు గౌడ్, జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో మహిళా దినోత్సవం

**వలిగొండ, మార్చి 3 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శిశు




సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ మహిళ సాధికారత ఇంకా సమాజంలో లింగ సమానత గురించి పూర్తిగా వివరించారు. అదేవిధంగా మహిళలకు ఉన్నటువంటి చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలని దానిపై ఆమె వివరించారు అదేవిధంగా మహిళలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కూడా ఆమె సూచించారు ఇంకా మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ఆమె క్షుణంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి చాగంటి శైలజ సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ సెక్టార్ సూపర్వైజర్ గోద ధనమ్మ ఎంపీటీసీ లు యశోద భాగ్యమ్మ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి అంగన్వాడీ టీచర్లు రాపోలు సునీత వసంత పద్మావతి బాల విజయ ఉపేంద్ర సోమేశ్వరి సబిత నాగమణి బాలమణి రాణి కలమ్మ పుణ్యవతి శోభ మంగమ్మ శ్రీలత మహేశ్వరి ప్రేమలత వసంత తదితరు పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు.

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**చింతపల్లి మార్చి 3(మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండలంలోని కుర్మేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల్లోని విద్యార్థులకు (లింగ



సమానత్వం)పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమాదేవీ నరేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ....నేటి సమాజంలో మహిళల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైందని...అన్నీ రంగాల్లో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు ఆడపాల వాణీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరభ్యాసం–అన్నప్రాశన

**చింతపల్లి మార్చి 3(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని హోమంతాలపల్లి, గొలపల్లి గ్రామాలోని అంగన్వాడీకేంద్రాల్లో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరభ్యాసం–గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి, సర్పంచ్



ఎన్.ప్రేమలత, వార్డు సభ్యులు యాదమ్మ, టీచర్లు కే.రజిత, రాణీ, పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య సిబ్బందికీ భోజన వసతి

**చింతపల్లి మార్చి 2(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బందికీ వెంకటేశ్వరగర్(మాల్)కు చెందిన 12వ వార్డు సభ్యురాలు ఎండి.రఫీయా ఖలీల్ దంపతులు గురువారం భోజన వసతి సౌకర్యం కల్పించారు. ఈ మేరకు వారు



మాట్లాడుతూ సమాజంలోని ఉద్యోగస్థులకు, యువతీ– యువకులకు, విద్యార్థుల కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తామన్నారు.

# పేదల కడుపును కొట్టి సంపన్నులకు దోచి పెడుతున్న మోడీ

**తిరుమలగిరి మార్చి 03 మనం న్యూస్‌:** పేదల కడుపులు కొట్టి సంపన్నుల జేబులను నింపుతున్న ప్రభుత్వం బిజేపి అని తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు మహిళలతో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గతంలో రూ. 400 ఉన్న వంట గ్యాస్ ధర గడిచిన 8 ఏళ్లలో ఏకంగా రూ. 1176.56కు పెంచి మహిళలపై ఆర్థిక భారం బీజేపి మోపిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేసిఆర్ నేతృత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అయిన రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కేసిఆర్ కిట్, దళిత బంధు, పథకాలు ప్రవేశపెట్టి పేదల అభివృద్ధికి తోడ్పటును అందిస్తుంటే, ఇది జీర్ణించుకోలేని కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రానివ్వకుండా చేస్తున్నారని విమర్శించారు. అంబానీ, ఆధానీలు గుజరాత్‌కు చెందిన వారని, వీరికి గులాంగిరి ప్రధాని మోడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. కుటుంబ ం విలువ అంటే తెలియని మోడీ కుటుంబాలపైన ధరల భారాన్ని మోపరాని అన్నారు. ప్రధాని మోడీ వేసుకునే డ్రెస్ విలువ రూ. 8లక్షలు ఉంటుందని, రూ. 8వేల కోట్ల విమానాల చార్జీలతో జల్సా చేయడమే తప్ప పేద ప్రజలను అభివృద్ధి చెందేవిషయంలో మీనావేశాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. బాజాపా నాయకులు గ్రామాలలోకి వస్తే చెప్పులతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, మండల పార్టీ అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపిపిలు స్నేహలత, పురం మణి, నాయకులు సతీష్, చంద్ర శేఖర్, వెంకటేశ్వర్లు, కల్లెట్లపెల్లి ఉప్పలయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గోన్నారు.





**కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలిః సిపిఐ**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెల్లంల యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో తొండ గ్రామంలోని తిరుమలగిరి, తొర్రురు జాతీయ రహదారిపై ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దగ్ధంచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి ఎక్బాల్, ఆశోక్, శ్రీకాంత్, వెంకన్న, రాజాలు, చంద్రు, ఫాయాజ్, యాకన్న, కొమురయ్య తదితరులు పాల్గోన్నారు.

# 6న నిర్వహించే సదస్సును జయప్రదం చేయండి




**సూర్యాపేట టౌన్ మార్చి 03 మనం న్యూస్‌:** ఈనెల 6న జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహరెడ్డి భవన్‌లో నిర్వహించే కార్మిక కర్షక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి శ్రీరాములు, మట్టిపెల్లి సైదులు కోరారు. శుక్రవారం ఎంవిఎన్ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మోడీ ప్రధానమంత్రి అయిన నాటి నుండి దేశంలో ఉన్న సంపద మొత్తం అంబానీ, అధానీలకు కట్టబెడుతూ కార్మికులు, కర్షకులపై మోయలేని భారం మోపుతున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను మారుస్తు నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. దేశానికి సంపద సృష్టి కర్తలైన కార్మిక వర్గానికి కనీస వేతనం రావడంలేదని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అన్నమో రామచంద్ర అని రోదిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

# వీధి శునకాల పట్టివేత



**సూర్యాపేట టౌన్ మార్చి 03 మనం న్యూస్‌:** పట్టణంలోని 45వ వార్డులోని ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు వీధి కుక్క(శునక) లను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది చేత పట్టిస్తున్న ఆ వార్డు కౌన్సిలర్ గండూరి పావని, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... కుక్కలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి

**పెన్ పహడ్ మార్చి 03 మనం న్యూస్‌:** మండల పరిధిలోని పెన్ పహడ్, దుబ్బతండా, గుజుల మోల్కపురం, ఛీదేళ్ల గ్రామాలలో ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్, నాయకులు వేణారెడ్డి, నారాయణ, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, జనార్ధన్, సైదులు, సునీల్, గాంధీ, చంద్రం, శివనాయక్, రాంబాబు, కేశవులు పాల్గోన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట టౌన్ మార్చి 03 మనం న్యూస్‌:** సూర్యాపేట మండల పరిధిలోని పిన్నాయిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల అధికారులగా విద్యార్థులు ఎంతో చక్కగా ఒక్కరోజు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... విద్యార్థులు నిర్వర్తించిన ఒక్కరోజు బాధ్యతలను భవిష్యత్తులో అదే స్థానంలో ఉండాలని కొరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సన్నీల్ల అంజయ్య, వాంకుడోతు వెంకన్న, ఉపాధ్యాయులు కిషన్ ప్రసాద్,ఆనంద్, భార్గవి బాయి, మాధురీభవాని, శ్రీధర్, కవిత, మధు, భవాని, తదితరులు పాల్గోన్నారు.

# ఆయూష్మాన్ భారత్‌తో ఉచిత వైదం

**సూర్యాపేట టౌన్ మార్చి 03 మనం న్యూస్‌:** ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 1350 రకాల వైద్య చికిత్సలను ప్రయివేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చేయించుకునే అవకాశం ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 43వ వార్డులో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్ అక్బర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ కర్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..... దేశ ప్రజలందరికి ఆరోగ్య భద్రత కొరకు ప్రధాన మంత్రి మోడీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఉచిత బీమా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్స మహలక్ష్మి, నాయకులు ఎండి అభిద్, తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు పరీక్షలపై అవగాహనపై సదస్సు

**తిరుమలగిరి, మార్చి03(మనం న్యూస్):** 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్షలపై భయాన్ని ఒత్తిడులని తొలగించడానికి ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఈవో శాంతయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటి కేంద్రంలోని జనగాం రోడ్డులో గల ఎస్.ఎస్.ఆర్ ఫంక్షన్‌లో శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటలకు వరకు రాష్ట్ర స్థాయి నిపుణులచే అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. తిరుమలగిరి మండలంలోని పదవ తరగతి పరీక్షలు రాయనున్న 600మంది విద్యార్థులు పాల్గొంటరని తెలిపారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, కలెక్టర్ వెంకట్రావు, ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ రాధారెడ్డి, జిల్లా విద్యాధికారి అశోక్ పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి



**నడిగుడెం మార్చి 03 మనం న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో ఎంపిపి యాతకుల జ్యోతి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక శాసన సభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం కార్యక్రమాన్ని దిగ్విజం చేసే విధంగా కార్యచరణ చేస్తున్నామని, ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడిపిఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సర్పంచ్ పుల్లమ్మ, ఎంపిటిసి రమాదేవి, నాయకులు రాంరెడ్డి, ప్రసాద్, పిచ్చయ్య, డాక్టర్ అనిత, ఎంపిఓ లింగారెడ్డి, గ్రామ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశావర్కర్లు తదితరులు పాల్గోన్నారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సోమ నర్సయ్య



**తిరుమలగిరి మార్చి 03 మనం న్యూస్‌:** సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షుడిగా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి సోమనర్సయ్యను శుక్రవారం జరిగిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమనర్సయ్య మాట్లాడుతూ..... జిల్లాలో రైస్ మిల్లర్స్ ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి రైస్ మిల్లర్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సోమనర్సయ్యను ఆర్యవైశ్య సంఘం శుభకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ కాంట్రాక్టర్స్ యునియన్ అధ్యక్షుడుగా జలీల్



**సూర్యాపేట టౌన్ మార్చి 03 మనం న్యూస్‌:** మున్సిపల్ కాంట్రాక్టర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడుగా సయ్యద్ జలీల్ పాషా శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో మొత్తం 50 మంది కాంట్రాక్టర్లు ఉన్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జలీల్‌ను సభ్యులు పూలమాలలు వేసి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు హలీం, బత్తుల సురేష్, సందీప్, రాజు, రాజేష్ నాయక్, సురేష్, మహేష్, రవి, వీరయ్య తదితరులు పాల్గోన్నారు.

# మామిడాలలో 2వ విడత కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**తిరుమలగిరి, మార్చి03(మనం న్యూస్):** మండల పరిధిలోని మామిడాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మురగొమ్ముల స్నేహలత శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. 18 సంవత్సరాల పైబడిన అవసరం ఉన్న వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కళ్ల అద్దాలు పంపిణీ చేస్తారని తెలిపారు. అందత్వ నివారణ కోసం ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని చెప్పారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, సీహెచ్వో మాలోతు బిచ్చునాయక్, సర్పంచ్ బెడిద కరుణాకర్, క్యాంప్ డాక్టర్ సమతరాణి, సూపర్వైజర్ స్వరూపకుమారి, సంధ్యారాణి, పంచయాతీ కార్యదర్శి మధుకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు యాకూబ్‌నాయక్, సరిత, రజిత, యశోధ, ఎల్లేష్, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లోకల్ పత్రికల ఎడిటర్లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను కోరిన కోర్ కమిటీ



**నల్గొండ , మార్చి 3(మనం న్యూస్) :** చిన్న/లోకల్ పత్రికల ఎడిటర్లందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణని కోర్ కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దాదాపు గంట సేపు చిన్న పత్రికల సమస్యల గురించి మీడియా అకాడమీ చైర్మన్‌కి వివరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న సమాచార శాఖలో ఎంపానెల్ అయినా అన్నీ పత్రికల ఎడిటర్లకు ప్రభుత్వ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరడం జరిగింది. చిన్న పత్రికలకు కొన్ని మినహాయింపులు ఇస్తూ, వాటిల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరడం జరిగింది. చిన్న పత్రికల అప్ గ్రేడింగ్ ప్రక్రియ జరగకపోవడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని అల్లం నారాయణ గారికి వివరించడం జరిగింది. వెంటనే అప్ గ్రేడింగ్ చేయాలని కోరడం జరిగింది. యూనియన్లకు అతీతంగా చిన్న/లోకల్ పత్రికల ఎడిటర్లు ఏకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. చిన్న పత్రికల వారికి నిర్వహణ భారం పెరిగిన దృష్ట్యా అడ్వర్టైజ్మెంట్ నిధులు పెంచాలని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు ఎండి యూసఫ్ బాబు, భీమగాని మహేష్ గౌడ్, మాతంగి దాస్, ఎ.శ్రీనివాస్ ,తాటికొండ కృష్ణ,వై.ఎల్.ఎచ్. అశోక్, డి.బాలకృష్ణ, అఫ్రోజ్ ఖురేషి, హుస్సేన్ ఎక్బాల్, ఎం.డి. మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నల్గొండ, మార్చి 3(మనం న్యూస్) :** జడ్పీ ఫ్లో లీటర్ తిప్పర్తి జడ్పిటిసి బీఆర్ఎస్ నాయకులు పాశం రామ్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా వివిధ మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు మైనార్టీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సాలవులతో పూలమాలవేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు అన్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**దమ్మపేట, మార్చి 3 (మనం న్యూస్) :** దమ్మపేట మండలం దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక ప్రజా ప్రతినిదులు మరియు నాయకులతో కలిసి 50 కళ్యాణ లక్ష్మి,1 షాది ముబరాక్ చెక్కులు మరియు 58 జీఓ ప్రకారం 14 ఇళ్ళ పట్టాలను లబ్ధిదారులకు అశ్వారావ ్రపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గారి నాయకత్వములో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని.దేశంలో ఎక్కడ లేని పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయని.రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు ఉంటారు కానీ మన తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్రాన్నే తెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన అన్నారు అలాగే.రైతులకు పెట్టుబడి సహాయంగా 1ఎకరానికి 10,000 ఇస్తున్నారని.రైతులు ప్రమాదవశాత్తు మరణిస్తే 5,00,000 లక్షల రు రైతు భీమా ఇస్తున్నారని.దళిత బిడ్డల అభివృద్ధి కై దళిత బందు పథకం అమలు చేశారని ఇలాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండడం మన అదృష్టంగా భావిస్తున్నా నని ఇలాంటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి అండగా ఉండటం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ,వైస్ ఎంపీపీ,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మండల నాయకులు,గ్రామ టౌన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా

# 'ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవ' వేడుకలు

**ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 3 (మనం న్యూస్) :** నగరంలోని స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో శుక్రవారం ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని ప్రతి ఏడాది మార్చి 3న జరుపుకుంటున్నామంటూ, మనుషుల స్వార్థానికి అరణ్యాలు, అరణ్యాలనే ఆవాసం చేసుకున్న ఎన్నో వన్యప్రాణుల మనుగడకు ప్రమాదం కలుగుతుందంటూ కొన్ని లక్షల వన్యప్రాణులు అంతరించిపోయే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వన్యప్రాణులు అంతరిస్తే చివరకు మనిషి మనుగడకు ముప్పు తప్పదని, ప్రపంచంలో జీవవైవిద్యం సజావుగా ఉంటేనే భూమి మీద మనుషుల మనుగడ సజావుగా ఉంటుందని అన్నారు., రోజు రోజుకు పెరుగుతున్న మానవ అవసరాలు, వాతావరణ కాలుష్యం, జీవజాతులు, సహజ వనరులలో జీవవైవిద్యాన్ని దెబ్బతీస్తున్నాయని, అందుకే రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జీవకారుణ్య భావనము పెంపొందింపజేస్తూ 'అడవులను రక్షించండి జంతువులను కాపాడండి' అంటూ వివిధ జంతువుల వేషాదారణలో వచ్చిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు , ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి



**జాజిరెడ్డిగూడెం, మార్చి03(మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని జాజిరెడ్డిగూడెం పాఠశాల హెచ్ఎం కె. తబిత అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 1988-89 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు గురువారం బీరువా, ఇతర సామాగ్రిని బహుకరించారు. అలాగే పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం సందర్భంగా కూచిపూడి నృత్యప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారికి భోజనాలను అందించిన పూర్వ విద్యార్థులలో ఒకరైన మాచర్ల మల్లిఖార్జున్, శ్రీనివాస్ సోదరులకు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ధర్మారపు వెంకటయ్య, దాసరి సోమయ్య, పెద్ది శ్రీనివాస్, పగిళ్ల సైదులు, ఏలె వెంకన్న, బొమ్మరబోయిన వెంకన్న, దాసరి నాగరాజు, దడిపెల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కిరికిరి...

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల్లో చక్రం తిప్పిన హస్తం నేతలు ఉన్న పేట జిల్లాలో పార్టీ పరిస్థితి ఇంత దారుణ స్థితికి దిగజారిపోవడానికి..... కర్ణుని చావుకు అనేక కారణాలు అన్న చందంగా బురద జల్లుకొవడమే పనిగా పార్టీ నేతల తీరు ఉంది.... జిల్లా పార్టీ కార్యవర్గం..... అభియాన్ యాత్రను ప్రారంభించకముందే ఇలాంటిది కొనసాగితే పరిస్థితి ఏటువైపుకు దారి తీస్తుందోనని కార్యకర్తలు కలవరపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలను ప్రకటించినప్పటికి ఇప్పటివరకు జిల్లా కార్యవర్గ..... ఎంపిక ప్రకటన ఒక దారికి రాలేదు..... ఇటివల రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ ఠాక్రే ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గ పార్లమెంట్‌కు సంబంధించిన బ్లాక్ కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్యనేతలతో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన సూచనల కోసం సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే.... అయితే రానున్న అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది... ఎన్నికల వేళ.... ఇదేం గొల అంటు పార్టీ సీనియర్ కార్యకర్తలు, అభిమానులు తమ అసహానాన్ని బహిరంగంగానే వ్యక్త పరుస్తున్నారు..... నీదోక దారి... నాదోక దారి అంటు నాయకులు వ్యవహరిస్తున్న తీరును కనీసం అధిష్టాన పెద్దలుకూడా..... పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం విచారకరం..... అయితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇదే వర్గపోరు, ఐదు నియోజకవర్గాలలో తారస్థాయికి చేరుకుందని ఆ పార్టీ అగ్రనేతలే తమ అధినాయకునిదృష్టికి తీసుకురావడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ..దీంతో ఉమ్మడి జిల్లాలో హస్తం పార్టీ... కనుమరుగు అవుతుందోనన్న ఆందోళన క్యాడర్‌ను సతమతం చేస్తుంది. అయితే కొందరు పార్టీ శ్రేణులు మాత్రం.... హస్తం పార్టీలో నేతలు కొందరు నాయకుల మధ్య.... అటు పోట్లు తమ పార్టీకి సహజమేనని అంటున్న తీరు గమనర్హం.... నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలకు అధిష్టానం చెక్ పెట్టకుంటే..... ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ... ఖాతను తెరవడం కూడా కష్టమేనని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# మిషన్ భగీరథతో

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించి ఆదివారం వరకు పాత ఫైలింగ్ పద్ధతి విధానం అమలులో ఉంటుందని, తదుపరి జిల్లా శాఖలనుండి పేపర్ రహిత ఈ - ఆఫీస్ విధానం అమలులో ఉంటుందని, అధికారులందరు తప్పక ఈ విధానాన్ని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపుకలెక్టర్ ఎస్ మోహన్‌రావు, హేమంత్ కేశవ్, మిషన్ భగీరథ ఎస్సీ సురేష్, ఈఈలు పాపారావు, రామారావు, జడ్పీసిఈఓ సురేష్‌కూమార్, ఆర్‌డిఓలు కిషోర్‌కూమార్, వెంకరెడ్డి, స్పెషల్ ఆఫీసర్లు, డీఇ, ఎఈలు తదితరులు పాల్గోన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను

(మొదటి పేజీ తరువాయి)

అంద చేయడం జరుగుతుందని అన్నారు. కంటి పరీక్షల కోసం వచ్చిన ప్రజలతో క్యాంపు ఏర్పాటు, నిర్వహణ,కంటి వెలుగు పరీక్షల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేసుకున్న వారు క్యాంపు నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కొండల్ రావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు. 48 వార్డులో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం₹ పట్టణంలోని 48 వార్డులు కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ హేమ కవితా దయాకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నాంపల్లి మనోహర్, కృష్ణ, శ్రీనివాస్, కోటయ్య, రాజయ్య, విజయ్ , ఆర్ పి పద్మ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్ ధరలపై

(మొదటి పేజీ తరువాయి)

యాత్ర పేరుతో తెలంగాణాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ మునుగోడు ఎన్నికల ప్రచారానికి రాక పోవడం వెనుక దాగి ఉన్న మర్మం కుడా రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ కి ఉన్న సంబంధాలే కారణమన్నారు. యావత్ భారతదేశం బి ఆర్ యస్ వైపే చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనే దారిద్ర్య నిర్మూలన జరుగుతుందన్న విశ్వసనీయత దేశ ప్రజల్లో బలంగా పెరిగిందన్నారు.పెరిగిన గ్యాస్ ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తుందన్నారు.